




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
10-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 212

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## దీదీ ఆస్తులు అంతంత మాత్రమే

చిర,చరాస్థులు కూడా లేవు

సొంత ఇల్లు అంతకన్నా లేదు

బ్యాకులో కేవలం రూ.12.4లక్షల నగదు నిల్వ

2లో

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

భారీగా పోలింగ్ శాతం నమోదు

అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం



2లో

# టార్గెట్ పొంగులేటి

### మంత్రి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ ఆరోపణలు

### రాఘవ కన్ స్ట్రక్షన్స్ పనులన్నీ తెరపైకి

### భూ దందాలకు పాల్పడుతున్నారంటూ ప్రచారం

### పార్టీ పత్రికలో రోజువారీ సీరియల్ గా కథనాలు

### తమ వాళ్ల దందాలు బయటకు రాకూడదనే?

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**

తెలంగాణలో కొద్ది రోజులుగా ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల ఆరోపణలు, ఆలోచనలు అన్నీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చుట్టూనే తిరుగుతున్నాయి. మంత్రికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ సంస్థ చేపడుతున్న పనులను ప్రస్తావిస్తూ పదునైన విమర్శలు చేస్తున్నారు. పొంగులేటిని టార్గెట్ చేయడం ద్వారా అంతిమంగా రేవంత్ రెడ్డి సర్కారును ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యేకించి

# రేవంత్ కన్నా... కెసిఆర్ పాలనే బెటర్

### నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కెసిఆర్

### తెలంగాణ ఏర్పాటు కెసిఆర్ వల్లనే సాకారమయ్యింది

జాయతీయ స్థాయిలో బిజెపి..రాష్ట్రంలో కెసిఆర్ బెటర్

కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు

మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన



2లో

**జగిత్యాల,ప్రభాత సూర్య :**ంవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

రాజకీయాల్లో నిఖార్సయిన నేత

జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్

జగిత్యాలలో జీవన్‌తో భేటీ

7లో



## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా

పొంగులేటిపై ఆరోపణలు కాదు.. దమ్ముంటే చర్చకు రావాలి

మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ):మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని



## పొంగులేటి కాదు.. పొంగులూటీ

బాంబులు పేలుతాయన్న బాంబులేటి

అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు

క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు

నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు

గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం

2లో

## ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

- 21 నెల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం
- జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి
- విభజన కన్నా జగన్ వల్లనే ఎపి నష్టపోయింది
- 'మీ భూమి–మీ హక్కు' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
- బాపట్ల జిల్లా సూరేపల్లిలో పట్టా పుస్తకాలు అందచేత

**బాపట్ల,ప్రభాత సూర్య :** ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని..దానిని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో





## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క వెల్లడి

**ఖమ్మం,ప్రభాత సూర్య :**కేసీఆర్ హయాంలోని పదేళ్ల వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

## పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం


తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి

స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ర్యూజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ

లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి



7లో

# టార్గెట్ పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పనిని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తన భుజాలకెత్తుకున్నారు.హరీశ్ రావు ఏం చేసినా పక్కా ప్రణాళిక ప్రకారమే చేస్తారు. ప్రస్తుతం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినిర్వహిస్తున్న మైనింగ్ శాఖను గతంలో కేటీఆర్ నిర్వహించగా.. ఆ సమయంలో ఎన్నెన్నో అక్రమాలు, అరాచకాలు జరిగాయంటూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలోనే బయటపెట్టారు. అంతేకాదు.. ఆ అక్రమాలపై సీబీసీఐడీ విచారణ కూడా జరిపిస్తామని ప్రకటించారు. ఈ అక్రమాల్లో హరీశ్ రావు సోదరుడి ప్రమేయం ఉందని చెప్పారు. దీంతో ఉలికిపాటుకు గురైన హరీశ్ రావు.. తమ కుటుంబం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మంత్రి పొంగులేటిపై పడ్డారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే నాదర్ గుల్ భూముల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని అంటున్నారు. రంగారెడ్డి జిల్లా నాదర్ గుల్ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 613లో 373 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. సుమారు రూ.7 వేల కోట్ల విలువైన ఈ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలు ప్రయత్నిస్తున్నాయని హరీశ్ రావు ఆరోపించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటించి ఏపీ ఐఐసీకి అప్పగించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వీటిని 22ఏ నిషేధిత జాబితాలో పెట్టారు.



**రైతులను భయపెట్టారంటూ..**

నిషేధిత జాబితాలో ఉన్న నాదర్ గుల్ భూములకు సంబంధించి మంత్రి పొంగులేటి తన అధికార బలాన్ని ఉపయోగించి రైతులను భయపెట్టి దానిచుట్టూ ఫెన్సింగ్ వేశారని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. దీంతో 600 మంది పేద రైతులు నష్టపోతున్నారని చెబుతున్నారు. ముఖ్యమంత్రికి, హైడ్రాకు ఇదేవీ కనిపించడంలేదా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే దీనిని మంత్రి పొంగులేటి తిప్పికొట్టారు. నాదర్ గుల్ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని, తిరిగి ఇప్పుడు తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక రాఘవ కనస్ట్రక్షన్ సంస్థ ఎలాంటి అనుమతులు లేకుండా స్టోన్ క్రషింగ్ చేస్తోందని, మైనింగ్ చేస్తోందని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా జీవో 111 పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతోందని అంటున్నారు. అయితే ఈ విషయంలో పొంగులేటికి ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని, రూ.2.74 కోట్ల జరిమానా వసూలు చేశామని ప్రభుత్వం చెబుతోంది.

**ఖమ్మంలో రాజకీయంగా దెబ్బతీసినందుకే..**

పొంగులేటిని బీఆర్ఎస్ టార్గెట్ చేయడం వెనుక మరో ప్రధానమైన కారణం ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలేనని అంటున్నారు. గతంలో బీఆర్ఎస్ లో ఉన్న పొంగులేటి .. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లో చేరారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ను దెబ్బీతీయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దీంతో పొంగులేటి లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తద్వారా కాంగ్రెస్ సర్కారును ఇరుకున పెట్టాలని చూస్తోంది.

# రేవంత్ కన్నా...కెసిఆర్ పాలనే బెటర్

రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలకున్నాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి రానున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాగా, కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు సైతం జీవన్‌రెడ్డి ఇంటికి రానున్నారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించనున్నారు. 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడేండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# పొంగులేటి కాదు.. పొంగులూటీ

వనపర్తి,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు.గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండిపడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి మనకు ఆదర్శం కాకూడదని సీఎం అన్నారు. సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భూమి నుంచి వచ్చే ఆదాయమే కాకుండా.. సముద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేసిందని.. ప్రతి దానిపైనా అప్పులు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఆనాడు హైదరాబాద్‌ను డెవలప్ చేశానని.. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్నీ ఆలోచించే రాజధానికి అమరావతి పేరు పెట్టానని స్పష్టం చేశారు. 'ప్రజా రాజధాని.. దేవతల రాజధాని.. అమరావతి' అని పేర్కొన్నారు. ఆనాడు బాబాయ్‌ని చంపి.. ఆ నేరం తనపై వేశారని సీఎం మండిపడ్డారు. అమరావతిపై జగన్ కక్షగట్టారని.. ఆనాడు ఆడబిడ్డలను వేధించారన్నారు. డ్రోన్లతో ఆడబిడ్డలను వీడియోలు తీశారని, లాఠీలతో కొట్టించారని గుర్తుచేశారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచిందన్నారు. ప్రాంతాలు, కులాలతో రాజకీయం చేస్తే గెలవలేమని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు జగన్ ఒక్కడే సైకో అనుకున్నామని.. వైసీపీ నేతలంతా సైకోలుగా మారారని వ్యాఖ్యానించారు. 'నీలాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదు' అని స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే విధ్వంసం చేశారని... ప్రతిపక్షంలో ఉంటే బెదిరిస్తున్నారని అన్నారు.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ:** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది.

# దీదీ ఆస్తులు అంతంత మాత్రమే

కోల్‌కతా,ఏప్రిల్ 9 : మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముఖ్యమంత్రిగా దాదాపు పదిహేనేళ్లుగా కొనసాగుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఆమెను అందరూ 'దీదీ' అని పిలుస్తారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పటికీ, ఆమె గడుపుతున్న నిరాడంబర జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శంగా నిలుస్తోందని అంటున్నారు. ఇప్పటికీ తన పేరిట ఒక సొంత ఇల్లు, భూమి లేవని ఆమె వెల్లడించడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భవానీ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మమత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో కూడా ఆమె ఎప్పటిలాగే తన ట్రేడ్‌మార్క్ కాటన్ చీర, హవాయి చెప్పులతో ఎంతో సాదాసీదాగా కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.మమతా బెనర్జీ అఫిడవిట్‌లో సమర్పించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇండియన్ బ్యాంక్‌లో దీదీ పర్సనల్ ఖాతాలో సుమారు రూ.12.4లక్షలు ఉన్నాయి. ఎన్నికల ఖర్చుల కోసం అదే బ్యాంక్‌లో ఉన్న మరో ఖాతాలో రూ.40,000 ఉన్నాయి. అంటే మొత్తం బ్యాంకు నిల్వలు సుమారు రూ.13 లక్షలు. చేతిలో రూ.75,000 నగదు ఉన్నట్లు మమతా బెనర్జీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దీదీ వద్ద కేవలం 9.75గ్రాముల బంగారు ఆభరణాలు మాత్రమే ఉన్నాయి. 2021లో దాని విలువ రూ.88,887 ఉండగా, ప్రస్తుతం బంగారం రేటు పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది. మమత బెనర్జీకి సొంత ఇల్లు లేదు. ఎక్కడ వ్యవసాయ భూమి కానీ, నివాస స్థలాలు కానీ లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని ఆమె తన అఫిడవిట్‌లో తెలిపారు. గత ఐదేళ్లలో మమత బెనర్జీ ఆస్తులు తగ్గడం గమనార్హం. కాగా, 2021లో ఆమె చరాస్తులు విలువ రూ.16.72లక్షలుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 4.2025-26 ఆర్థిక సంవత్సరంలో దీదీకి రూ.40,600 టీడీఎస్ రిఫండ్ వచ్చినట్లు తన అఫిడవిట్‌లో తెలిపారు. ఇక రాయల్టీలు, బ్యాంక్ వడ్డీలు తన ప్రాథమిక ఆదాయ వనరుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల్లో కాళీఘాట్‌లోని 30 డి హరీశ్ చటర్జీ వీధిని తన చిరునామాగా పేర్కొన్నారు మమతా బెనర్జీ. అయితే, ఆ ఇల్లు ఆమె పేరిట రిజిస్టార్ మాత్రం కాలేదు. ఇప్పటి వరకు తనకంటూ ఒక సొంత ఇల్లు లేదని ఆమె అఫిడవిట్‌లో పేర్కొనడం గమనార్హం.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

జగిత్యాల,ఏప్రిల్9: ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు..







## ప్రభుత్వ బడుల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మార్క్ కృషి

**గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదివి మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు 15 వేలు, 10వేలు, 7.5 వేల ప్రోత్సాహం అందించిన రాజగోపాల్ రెడ్డి**

**ఈ సంవత్సరం మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి 25 వేలు, 15 వేలు, 10 వేల రూపాయల ప్రోత్సాహకం అందిస్తానని ప్రకటన**

**ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలి**

**సమూల మార్పులు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి చాలా బాగా విద్యావ్యవస్థ మీద ఫోకస్ చేస్తున్నాడు**

**ప్రపంచంలో అత్యున్నత స్థాయికి వెళ్లిన వారందరూ ప్రభుత్వ బడుల్లో విద్యను అభ్యసించిన వారే**

**ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు, ఏప్రిల్ 09(ప్రభాత సూర్య):** బడి గుడి తో సమానమని ప్రతి గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ... మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు... గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో చదివి 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15 వేలు, 10 వేలు, 7500 రూపాయల ప్రోత్సాహకం అందించమని... ఈ విద్యా సంవత్సరానికి ఈ ప్రోత్సాహకాన్ని పెంచుతున్నామని అన్నారు... ఈసారి పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి 25 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందిస్తామన్నారు... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉండదని... సమూల మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా బాగా విద్య వ్యవస్థ పైన ఫోకస్ చేస్తున్నాడన్నారు... ప్రపంచంలో దేశంలో రాష్ట్రంలో అత్యున్నత స్థాయికి వెళ్ళినవారందరు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వాళ్లేనని... ప్రభుత్వ పాఠశాలలో చదువు గొప్పగా ఉంటుందని తన అభిప్రాయాన్ని చెప్పారు.. మనం మన కుటుంబం గురించి ఎంత ఆలోచిస్తామో సమాజంలో ఉన్న పేద వాళ్ళ గురించి గ్రామం గురించి ప్రాంతం గురించి ఆలోచించినప్పుడే ప్రభుత్వ బడులు ప్రాంతం అభివృద్ధి చెందుతాయని,. మా అమ్మ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద నేను బ్రతికున్నంత వరకు పేదలకు ఆర్థిక సహాయం



చేస్తానన్నారు...

**వైయస్సార్ తో కొట్లాడి ఉదయ సముద్రం ప్రాజెక్టు తీసుకువచ్చిందే కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**పెండింగ్లో ఉన్న పది శాతం పనులను టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో పూర్తి చేయలేదు**

వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు కొట్లాడి మరి తీసుకొచ్చింది ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు అని, 90 శాతం పూర్తయిన ఆ ప్రాజెక్టును కావాలని 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ పక్కన పెట్టిందని, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మిగిలిన 10 శాతం పనులని పూర్తి చేసి భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి పంపులను ఓపెన్ చేశామని గుర్తు చేశారు... డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు ఎక్కడినుండి నీటిని తీసుకురావాలో అనే అంశాన్ని వదిలిపెట్టి కేవలం కమిషన్ల కోసమే టిఆర్ఎస్ పార్టీ రిజర్వాయర్ లు కట్టి వదిలిపెడితే.. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తరలించడానికి 1800 కోట్ల రూపాయలను మంజూరు చేయించానని ఆ పనులు మొదలయ్యాయని అన్నారు.. బ్రాహ్మణ విలన్ లో ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని గ్రామాలకు శాశ్వతంగా సాగునీరు తాగునీరు అందించడానికి భూసేకరణ పనులు జరుగుతున్నాయన్నారు.

### ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిస్వార్థంగా నిజాయితీగా పనిచేస్తున్న

మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిస్వార్థంగా నిజాయితీగా పని చేస్తున్నానని.. ఇటీవల కొంతమంది తమ స్థాయికి మించి మాట్లాడుతున్నారని రాజకీయాల్లో ఉన్నప్పుడు రాజకీయాలు మాట్లాడుకోవాలి రాజకీయాలు లేనప్పుడు అభివృద్ధి మీదనే దృష్టి పెట్టాలని అన్నారు... మునుగోడు నియోజకవర్గం లో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు 31 సబ్ స్టేషన్లు నిర్మాణం అయితే... మా ప్రజా ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాలలోనే 24 సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని . ప్రస్తుతానికి 132 కెవి సబ్ స్టేషన్ లు మూడు ఉండగా.. మరో మూడు 132 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేయించాను అన్నారు... రాబోయే 25 30 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని మునుగోడు నియోజకవర్గంలో లోవో ల్టేజి సమస్య లేకుండా చూడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు...



## పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించాలి: జెల్లి నరసింహులు..

**ఆలేరు ఏప్రిల్ 9 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో కృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి మదర్ డైరీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డైరెక్టర్ జెల్లి నరసింహులు గురువారం రోజున పాలోత్పత్తిదారుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్న మదర్ డైరీ సంస్థ వ్యాపారం చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. మదర్ డైరీ 15 రోజులకు ఒకసారి ఇవ్వవలసిన పాల బిల్లు ఐదు నెలలైనా 10 బిల్లు ఇవ్వకపోవడంతో రైతు కుటుంబాలు అప్పుల పాలవుతున్నారని అన్నారు. పశువులకు ప్రైవేటు దుకాణాల్లో దాన బస్తాలు కొనుగోలు చేయడంలో పశువులు గడ్డి కొరత అనేక రకాల సమస్యలతో మదర్ డైరీ పాల బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు తమ పాడే పశువులను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాబట్టి వెంటనే పాల బిల్లులు చెల్లించాలని లేనిచో మదర్ డైరీ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మొరిగాడీ అశోక్ ,మొరిగాడి దేవేందర్, జూగంటి శంకర్, పాకాల విఘ్నేశ్వర, పాపయ్య ,చిమ్మి రవి ,సిస రేణుక, చంద్రయ్య ,అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## పన్నీరు కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ...



**ఆలేరు ఏప్రిల్ 9 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు పన్నీరు నరసింహులు దశదిన కర్మకు ఆర్థిక సహాయంగా మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ సహకారంతో తూర్పు గూడెం గ్రామ శాఖ నరసింహులు కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తమ్మలి ఆశయం, గ్రామ ఉపసర్పంచ్ గంగారపు బాలస్టార్విన్, వార్డు సభ్యులు దూడల నరేష్, పాల సంఘం చైర్మన్ ఏదుల నరసింహ, మరియు బీసీ సెల్ అధ్యక్షులు బండి నరేందర్, సోషల్ మీడియా కో కన్వీనర్ బండి రాజు గౌడ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే కేఎస్ పీపీ నాలుగో స్నాతకోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న నీతి ఆయోగ్ పూర్వ సీఈఓ అమితాబ్ కాంత.**



**పటాన్చెరు, ఏప్రిల్ 9,ప్రభాత సూర్య :** మండలం లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) 2026 బ్యాచ్ విద్యార్థుల కోసం నాలుగో పట్టభద్రుల దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనున్న ఈ కార్యక్రమంలో 35 మంది పట్టభద్రులు ప్రజా విధానం, పరిపాలనా రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ మాజీ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అయిన అమితాబ్ కాంత్ విచ్చేస్తున్నారు. విశిష్ట సంస్కర్త, మేధో నాయకుడైన ఆయన, భారతదేశపు జీ-20 అధ్యక్షత సమయంలో కీలక పాత్ర పోషించి, చారిత్రాత్మకమైన న్యూఢిల్లీ నాయకుల ప్రకటనకు తోడ్పడ్డారు.ప్రజా సేవలో విశిష్టమైన వృత్తి జీవితం గడిపిన అమితాబ్ కాంత్, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, వ్యాపార సౌలభ్య సంస్కరణల వంటి పరివర్తనాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహించి, భారతదేశ ఆర్థిక, పాలనా స్వరూపాన్ని గణనీయంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులైన విద్యార్థుల బృందం యొక్క విజయాలను వేడుకగా జరుపుకోవడంతో పాటు, సమ్మిళిత వృద్ధికి, దేశ నిర్మాణానికి అంకితమైన భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో కేఎస్ పీపీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించనున్నారు.



## విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్ కార్మికుల రెండవ రోజు కొనసాగిన సమ్మె



**మిర్యాలగూడ , ఏప్రిల్ 9:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె రెండవ రోజు గురువారం మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ ఆర్టిజన్ ఉద్యోగుల టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ విధులు బహిష్కరించి విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు, జేఏసీ. నాయకులు రాము, ఆదిరెడ్డి మాట్లాడుతూ వారి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని , వారికి ఏపీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్ గా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ హాలియా సబ్ డివిజన్ నాయకులు అశోక్, మధు, గాలిబ్, ఆనంద్ , లలిత, సరిత, వివిధ సంఘాల నాయకులు నరేందర్ రెడ్డి, షఫీ ఖాన్, రాజేశ్వరరావు, ఆంజనేయులు, సైదులు, రిజ్వాన్, అశోక్, వెంకటరత్నం పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం సర్పంచ్ ఎలికట్టి భారత్

**వేములపల్లి ఏప్రిల్ 09 ప్రభాత సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలికట్టి భరత్ అన్నారు. గురువారం వేములపల్లి మండలం సల్కనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని తీసుకుని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి కేటాయించిన మిల్లులకు ఎగుమతి చేయాలని కోరారు. సహకార సంఘం సిబ్బంది అమాలి కార్మికులు రైతులను ఇబ్బంది పెట్టకుండా సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితి ఉపసర్పంచ్ గంట స్వాతి, నర్సయ్య, వార్డు సభ్యులు లకుడు, సందీప్, జగన్, సతీష్, తాజా మాజీ సహకార సంఘం డైరెక్టర్ బిక్షం, నాయకులు కంకణాల సైదిరెడ్డి, సబ్బు లింగారెడ్డి, సంధినేని శ్రీనివాస రావు, చలపతి రావు, జానకి రెడ్డి, రామలింగారావు,వెంకట్ రెడ్డి, ఊదరి చిన వెంకన్న , గడ్డమీది వెంకన్న, జంగిలి లగేటు సహకార సంఘం సిబ్బంది ముక్క వెంకన్న,కొండ సాయి,పసుల రైతులు హమాలీ లు తదిత రులు పాల్గొన్నారు.



## ఆపదలో ఆపన్నహస్తం

### టీజీ కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

**తుర్కయంజల్,ప్రభాత సూర్య:** ఆపదలో ఉన్న తెలంగాణ ఉద్యమకారుడు నక్క జంగయ్యగౌడ్ కుటుంబానికి టీజీ కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అండగా నిలిచారు. జంగయ్యగౌడ్ కూతురు అనూష కాలేయం సమస్యతో బాధపడుతోంది. ఆరోగ్యం బాగుపడాలంటే వైద్యులు రూ.80లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన జంగయ్యగౌడ్ అంత ఖర్చుపెట్టి వైద్యం చేయించుకునే పరిస్థితి లేదు. దీంతో విషయం తెలుసుకున్న కొత్తకుర్మ సత్తయ్య రూ.25వేల చెక్కును జంగయ్యకు అందించారు. అలాగే ప్రభుత్వంతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి వైద్య ఖర్చులకు అయ్యే డబ్బు సమకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు. జంగయ్యకు సాయం చేయదలిచినవారు ఫోన్ నెంబర్ 9347096677ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జెనిగె విష్ణువర్ధన్, కొంతం యాదిరెడ్డి, కారింగుల నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన చందాపూర్ సర్పంచ్ రామరాజు



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఏప్రిల్ 09:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ రామరాజు,ఉప సర్పంచి రాజ మల్లారెడ్డి 10 లక్షల రూపాయల ఎంపీ నిధులతో చేపట్టే 300 మీటర్ల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి దుర్గా మాత ఆలయం వరకు మూడు వందల మీటర్ల సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం చాలా సంతోషం అన్నారు. ఈ సందర్భంగా వారు మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇకముందు కూడా గ్రామాభివృద్ధికోసం ఎంపీ రఘునందన్ రావు సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోతే అర్జున్,పండరి,మాజీ ఉప సర్పంచి బుచ్చి రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి రిజ్వాన్,శ్రీకాంత్,నరేందర్, మహేష్,నర్సింలు,వీరేశం,శ్రీశైలం,రజిని కాంత్,లింగం తదితరులు పాల్గొన్నారు.


## అనంతారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన- ఏఈవో మురళి



**నల్గొండ ప్రభాత సూర్య:** నలగొండ మండల కేంద్రంలోని అనంతారం గ్రామంలో ఎన్డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం వ్యవసాయ అధికారి ఏఈఓ మురళి పరిశీలించారు. కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి, రైతులు పండించిన పంటను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు తేమ, తాలు, మట్టి ఇతరత్రా లేకుండా రైతులు చూసుకోవాలని సూచించారు తూకం, నాణ్యత ప్రమాణాలు సక్రమంగా పాటించాలని, రైతులకు పారదర్శకంగా మద్దతు ధర అందించాలని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, నగదు చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు త్రాగునీటి సౌకర్యం, టార్పాన్ కవర్స్, గోన సంచులు, వేసవి కాల దృష్టిలో అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి సి ఎం ఎస్ నిర్వాహకులు సుంకరబోయిన శంకర్ , తిరుపల నాగరాజు కదారి శంకర్, తిరుపాల పరమేష్ ఆవుల రాజు స్థానిక అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# నేటి విద్యా విధానంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారు

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ పురుషోత్తం



**మిర్యాలగూడ ఏప్రిల్ 9:-( ప్రభాత సూర్య):** నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్య నేటి తరాలకు అందించవలసిన అవసరం అధ్యాపకులపై ఉన్నదని తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం అన్నారు. కేవీఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్ షాప్ లో తెలంగాణ రాష్ట్రంలోని అధ్యాపకులకు రెండు రోజులపాటు ఏప్రిల్ 9, 10న నిర్వహిస్తున్నారు. ప్రారంభ రోజు గురువారం పురుషోత్తం మాట్లాడుతూ నేటి విద్యావిధానంలో ఉపాధ్యాయులు చాలా కీలక పాత్రను పోషిస్తున్నారని భవిష్యత్తు తరాలను నిర్మించే గురుతర బాధ్యతను పోషిస్తున్న ఉపాధ్యాయులు ఇలాంటి శిక్షణ తరగతులకు హాజరై సబ్జెక్టుపై మరింత పట్టు సంపాదించుకొని విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడం కొరకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయు లను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాభివృద్ధి కోసం అనేక సంస్కరణలను నూతన విధానాలను ప్రవేశపెడుతున్నదని ఇందుకు ఉపాధ్యాయులు కూడా తయారుగా ఉండాలని ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు కొన్ని తరాల విద్యార్థుల జీవితాలను మార్చగలుగుతాడని ముఖ్యంగా స్టాటిస్టిక్స్ లాంటి కఠినతర సబ్జెక్టుని విద్యార్థికి సులభంగా అర్థమయ్యేలాగా బోధించడం ఉపాధ్యాయుల కర్తవ్యమనే విధంగా కృషి చేయాలన్నారు. ఇటువంటి వర్క్ షాప్ లను నిర్వహిస్తున్న వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులు పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉంటారు జీవితాలను మెరుగు దిద్దాల్సిన బాధ్యత లెక్చరర్స్ పైనే ఉన్నదన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత కొన్ని సంవత్సరాల నుంచి అనేక రీసెర్చ్ కార్యక్రమాలను కొనసాగిస్తుందని భవిష్యత్తులో కూడా కళాశాల చేపట్టే పరిశోధనాత్మక కార్యక్రమాలకు మద్దతునివ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తంను కోరారు. కార్యక్రమ గెస్ట్ ఆఫ్ హానర్, రీజినల్ డైరెక్టర్ కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ హైదరాబాద్ ప్రొఫెసర్ సుజిత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల స్థాయిలో ఇలాంటి వర్క్ షాపులు నిర్వహించడమనేది ఎంతో అభినందించదగ్గ విషయమని అందుకు వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ చేపట్టే ఇంటెన్షిప్ కార్యక్రమాలకు కేవీఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఎంపిక చేస్తామని ప్రిన్సిపాల్ కు సుజిత్ కుమార్ మిశ్రా హామీ ఇచ్చారు. కార్యక్రమ విశిష్ట అతిథి విసిటింగ్ ప్రొఫెసర్ సెంటర్ ఫర్ ఎకనామిక్స్ సోషల్ స్టడీస్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ మాట్లాడుతూ ఎకనామిక్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పాత్ర పెరిగిందని తద్వారా అధ్యాపకులు కూడా నూతన వరవడిని ముఖ్యంగా టెక్నాలజీని స్టాటస్టిక్స్ ను అందిపుచ్చుకొని విద్యార్థులకు సులభతరంగా బోధించాలని అధ్యాపకులకు సూచించారు. వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేపడుతున్న రీసెర్చ్ కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ పురుషోత్తంకు తాను ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలుపుతానని, పరిశోధనా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డికి తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం రచించిన నేటి నిజం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు పుస్తకాన్ని అధ్యాపకులు అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ నుంచి 16 మంది లెక్చరర్లకు రెండు రోజులపాటు ఆన్ డ్యూటీ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# అడ్డగోలుగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమల్ల రామ్ నరసింహ గౌడ్



**తుర్కయంజల్,ప్రభాత సూర్య:** బీఆర్ఎస్ నాయకులపై అడ్డగోలుగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమల్ల రామ్ నరసింహ గౌడ్ అన్నారు. గురువారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కోహెడలో బీ ఆర్ ఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చిలుక మధుసూదన్ రెడ్డి బీ ఆర్ ఎస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పు పొందడానికి, తమ స్వార్థ ప్రయోజనాల రాజకీయాలు చేస్తూ ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటే భవిష్యత్తులో ఇబ్రహీంపట్నం గడ్డ పై తిరగనివ్వమని హెచ్చరించారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అయి ఉండి తన సొంత ఊరులో సర్పంచ్ సీటు గెలుపించుకోలేకపోయారని, తన స్థాయిని మరిచి, అర్హత లేని వారు బీ ఆర్ ఎస్ నాయకులపై విమర్శలు చెస్తే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతున్నారన్నారు. రైతుల శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో పెట్టుకొని కోహెడ లో 200 ఎకరాలలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మించాలని గతంలో కే సీ ఆర్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఫ్రూట్ మార్కెట్ కు కేటాయించిన భూములను టీజీఐసీ ఇచ్చి అక్కడ నుంచి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రూట్ మార్కెట్ ను కేసులు ఉన్న భూమిలోకి తరలించేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా గతంలో కే సీ ఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నేత, బీ ఆర్ ఎస్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, బిందు రంగారెడ్డి, కళ్యాణ్ నాయక్, సామ శ్రీనివాస్ రెడ్డి,చక్రవర్తి గౌడ్,కిషన్ గౌడ్, బుడ్డ బాబు,కోటేశ్వరరావు, ధనుంజయ్ గౌడ్, పల్లపు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న గండి మైసమ్మ బస్తీలో హిందూ సమ్మేళనం



### హిందూ సమ్మేళనంలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

### పిలుపునిచ్చిన రమణ మహర్షి ట్రస్ట్ అధ్యక్షుడు ఏమండ్ల మహేందర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 09 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండి మైసమ్మ బస్తిలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ కార్యక్రమాన్ని రమణ మహర్షి ట్రస్ట్ అధ్యక్షుడు ఏమండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుం ది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఈ నెల 18 న శనివారం సాయంత్రం 6.00 గంటలకు నిర్వహించనున్నట్లు ఏమండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. హిందూ సమ్మేళనంలో హిందూ బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక పెద్దలు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## రాబోయే తరానికి డాక్టర్లుగా పేద ప్రజల కు సేవలందించాలి

### ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డిసిసి చీఫ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** మెడికల్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తులో రాబోయే తరానికి డాక్టర్లు గా ఉంటూ పేద ప్రజల కోసం సేవలందించే దిశగా తీర్చిదిద్దాలని , అలాగే మెడికల్ కళాశాలలో మౌలిక సదుపాయాల గురించి వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున తో కలిసి శివసేన రెడ్డి పరిశీలించారు.గురువారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున పిలుపుమేరకు కళాశాల సందర్శించి పలు అంశాలపై చర్చించారు. వైద్య విద్యార్థులు ఎంతో మేధో శక్తితో చదువుతుంటారు. అలాంటి వారికోసం అప్పుడప్పుడు మానసిక ఉల్లాసం కోసం క్రీడలు నిర్వహించాలని సూచించారు.ప్రిన్సిపల్ తో కలిసి ప్రభుత్వం మెడికల్ కళాశాల ఆవరణాన్ని, మైదానాన్ని పరిశీలించారు. ఆయన వెంట డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పలువురు ఉన్నారు.

# పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీరు సరిపోయే విధంగా ఉండేలా గతంలో ప్రణాళికలు లేవు

- గతానికి ఇప్పటికీ త్రాగునీటి డిమాండ్ బాగా పెరిగింది
- జనాభా పెరుగుదలకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చాలి
- ఫ్లో మీటర్ వేస్టేజ్ ని తగ్గించి ట్యాంకులు పంపుల కెపాసిటీ ని పెంచాలి
- వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి
- ప్రస్తుత అవసరాలకు భవిష్యత్తు అవసరాలకు సరిపడా త్రాగునీరు అందించడానికి కావలసిన అంచనాలను రూపొందించండి
- త్రాగునీటి సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు, ఏప్రిల్ 09(ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గం లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా గతంలో త్రాగునీటి కేటాయింపుల ప్రణాళికలు సరిగా లేవని అందుకే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డిమాండ్ కు తగ్గ సప్లై సరిపోవడంలేదని.. వీటిని అధిగమించడానికి సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు గౌరవం కూడా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి... వేసవిలో తాగునీటి సమస్యలు దళిత కుండా ఉండడానికి తీసుకోవాల్సిన చర్య ల పై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు నియోజకవర్గ నాయకులు చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ సమీక్ష సమావేశంలో ప్రస్తుతం అవసరానికి కావలసిన త్రాగునీటి డిమాండ్ ఎంత ఉంది?సప్లై ఎంత చేస్తున్నారు? సప్లై లో లీకేజీల పరిస్థితి, పంపుల కెపాసిటీ ఎంత?ఓవర్ హెడ్ ట్యాంకుల కెపాసిటీ ఎలా ఉంది అనే విషయాలకు సంబంధించి కూలంకషంగా చర్చించారు... మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి కేటాయింపులు జరిపినప్పుడు పెరుగుతున్న జనాభా డిమాండ్ కు అనుగుణంగా కేటాయింపులు జరపకపోవడం వల్ల ప్రస్తుతం పెరిగిన జనాభా కు త్రాగునీరు సరిపోవడంలేదని దీనిని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు...చౌటుప్పల్ మున్సిపాలిటీ లాంటి



ప్రాంతాల్లో ప్రభుత్వం చూయించే జనాభా లెక్కల కంటే పదుల రెట్లు జనాభా పెరిగిపోయారని మిగతా పట్టణాలలో కూడా జనాభా ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు భవిష్యత్తులో పెరగబోయే జనాభాకు అనుగుణంగా త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు...పెరిగిన జనాభాకు అనుగుణంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 46.51 ఎం ఎల్ డి త్రాగునీరు అవసరం ఉండగా ప్రస్తుతం 27.8 ఎమ్మెల్డీల మీరు మాత్రమే వస్తుందని అధికారులు విన్నవించారు... ఈ గ్యాప్ ను పూడ్చడానికి ఎక్కువ మొత్తంలో త్రాగునీరు వచ్చేలా చేయడానికి కావాల్సిన బల్క్ సప్లై, మోటార్ల కెపాసిటీ పెంపుదల, ఇంట్రా నెట్వర్క్ కెపాసిటీ పెంపు, ఓవర్ హెడ్ ట్యాంకుల పెంపు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ కెపాసిటీ పెంపు అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఆయా మండలాల ఇంజనీర్లు, చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల కమిషనర్లు చైర్మన్లు మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఎన్ ఎస్ యు ఐ లో ప్రస్థాన నీ ప్రారంభించి దేశ రాజకీయాల్లో అనేకమంది సేవలందిస్తున్నారు

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఎన్ఎస్యుఐ ఎల్లప్పుడూ ముందుంటుంది

## తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రభాత సూర్య) :** ఎన్ ఎస్ యు ఐ లో తన ప్రస్థానాన్ని ప్రారంభించి అనేకమంది దేశ రాజకీయాల్లో అగ్రస్థానంలో దేశానికి సేవనందిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. మేడ్చల్-మల్కాగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఐడిపిఎల్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్, పృధ్వీ రాజ్ అధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు కూన రాఘవేంద్ర గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సాధు యాదవ్, వెంకటేష్ బిల్లా, తెలంగాణ రాష్ట్ర నాయకులు రితేష్ రావు, కుందన్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఎంతోమంది తొలి తరం నాయకులకు ఎన్ ఎస్ యు ఐ ఒక శక్తివంతమైన వేదికను కల్పించిందన్నారు. ఇక్కడ తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారిలో అనేకులు నేడు ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ముఖ్యమంత్రులుగా కూడా



దేశానికి సేవలందిస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఎన్ ఎస్ యు ఐ లక్షలాది మంది విద్యార్థులకు వారి విద్యాపరమైన ప్రస్థానంలో సహాయపడిందన్నారు. వారిలో అనేకులు ఇప్పుడు దేశ నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తున్నారని, విద్యార్థుల సమస్యలను లేవనెత్తడం లోనూ, మన దేశ సామాజిక ఐక్యతను పరిరక్షించడంలోనూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యూఐ నాయకులు సాయి కిరణ్, విజయ్ రెడ్డి, సాద్విక్, హరి రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ బండలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం..

## రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** గురువారం రోజు మసీద్ బండలో బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి



ఆహ్వానించాలని కోరారు, నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు , రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణంరాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.




# త్రెసా ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 9:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ డివిజన్ తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్(త్రెసా) ఆధ్వర్యంలో సబ్ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన చలి వేంద్రంను సబ్-కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. సబ్-కలెక్టర్ స్వయంగా కార్యాలయానికి వచ్చిన ప్రజలకు, సిబ్బందికి చలివేంద్రంలో ఏర్పాటు చేసిన నీటిని అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రెసా బాధ్యులను సబ్ కలెక్టర్ అభినందించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో త్రెసా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు, వేములపల్లి తహసీల్దార్ బి.హేమలత కార్యవర్గ సభ్యులు, డిప్యూటీ తహసీల్దార్ చాంద్ పాషా, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి.అబ్బాస్, తహసీన్, సయ్యద్ జమాల్, ఎండి.అఫ్రోజ్, రవి, ఉమేరా, బిందు, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, ఎప్రిల్ 9:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ వీటి టెంపుల్ వద్ద గురువారం మధ్యాహ్నం ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఆటోలో అక్రమంగా రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకున్నామని ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణరావు తెలిపారు .నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని పిడిఎస్ రవాణా చేస్తున్న గుండెబోయిన సింహాద్రి, ముడి నాగయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# నూతన కాలనీలకు మంచి నీరు అందించండి

## జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఏప్రిల్ 9,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గంలోని జలమండలి పరిధిలోగల నూతన కాలనీలకు సైతం రక్షిత మంచినీరు అందించేందుకు నిధులు కేటాయించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డి ని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామం, రాజరాజేశ్వరి కాలనీ ఫేజ్ 2, సృజన లక్ష్మి కాలనీ ఫేజ్ 4, టైలర్స్ కాలనీ, లింగమయ్య కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీలలో మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి రోజు ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. పైన పేర్కొన్న కాలనీలలో నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని.. రెండు కోట్ల నిధులు మంజూరు చేస్తే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి.. అతి త్వరలో నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు.

# శివ గంగా కార్ వాష్ ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ హరినాథ్ బాబు

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఎదలాపురం మున్సిపాలిటీ 13వ వార్డుల్లో శివగంగా కార్ వాష్ ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.కార్ వాష్ నిర్వాహకులు జిల్లా సుధాకర్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి వెంకటనారాయణ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ సంఘాని సుశీల తనయుడు వెంకటేష్ ఖమ్మం రూరల్ ఏఈ ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు చిన్నబోయిన వెంకటనారాయణ బైరు ఉపేందర్ గోగుల శ్రీనివాసరావు పేర బోయిన శ్రీనివాసరావు మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీరుద్దీన్ మౌలాలి యాసీన్ జాఫర్ కొండలు కాల్వ చిన్న నాయుడు పొదీల రాంబాబు చిన్నబోయి లక్ష్మీనారాయణ తోటమాల శ్రీను కాశి బోయిన శ్రీనివాసరావు లింగా చారి వెంకన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.....





**కొండాపూర్ ప్రభాత సూర్య :** కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా ఆసుపత్రిలో రూ. 40.50 కోట్లతో 100 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 100 పడకల నూతన క్రిటికల్ కేర్ విభాగం భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ మరియు టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధ. కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి డాక్టర్ క్రిస్టినా , డీ.ఎమ్.ఎచ్.ఓ. శ్రీమతి లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్ డీ ఓ వెంకట్ రెడ్డి , తహసీల్దార్ మహిపాల్ రెడ్డి , పలువురు నాయకులు, అధికారులతో కలిసి పనులకు భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య రంగ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిర్ణీత కాలవ్యవధిలో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని ఆధునీకరిస్తున్నామని తెలిపారు. 100 పడకల ఈ క్రిటికల్ కేర్ విభాగం అందుబాటులోకి వస్తే, అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స ఇక్కడే లభిస్తుందని, దీనివల్ల పెద్దాసుపత్రులపై ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, కాకి నిర్మల, కరీం లాలా, మారబోయిన రాజు యాదవ్, రాజేష్ యాదవ్, షేక్ చాంద్ పాషా, జే. బలరాం యాదవ్, తిరుపతి యాదవ్, కే. శివ కుమార్, ప్రసాద్ రావు, సందీప్, మాధవరావు, రమేష్, డా. మల్లేష్, ఫోటోగ్రాఫర్ గణేష్, బసవ రాజు, గణపతి, రవి శంకర్ నాయక్, దిలీప్, డా. రమేష్, గొల్లెం యాదగిరి, వెంకటేష్, గిరి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, సత్తిబాబు, రవీందర్ రెడ్డి, సంజు, వసీం, తేజ రెడ్డి మరియు స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ భవన ప్రారంభోత్సవం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబసంక్షేమ ,సైన్స్, టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా , డి ఎం లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , తహసీల్దా ర్ మహిపాల్ రెడ్డి , తాజామాజీ కార్పొరేటర్లు హామీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన తర్వాత కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,పిఎసి చైర్మన్ గాంధీ సందర్శించారు. వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, తదితర అంశాలపై పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ.40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్ని హంగులతో సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో నూతన బోరు మోటర్ ఏర్పాటు చేసిన సర్పంచ్



**మర్రిగూడ ఏప్రిల్ 9 ప్రభాత సూర్య :** మర్రిగూడ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి ఎద్దడి తీర్చేందుకు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన నిధులను 1,50,000 రూపాయల తో బోరు మోటర్ ఏర్పాటు మంజూరు చేశారు సూపరిండెంట్ శంకర్ నాయక్ అభ్యర్థన స్పందించి వెంటనే పరిష్కరించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ మరియు డాక్టర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం నేతలు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు వరంగల్ గ్రామీణ వైద్యుడు వింజమూరి విశ్వ ప్రకాష్ నూతన గృహప్రవేశానికి మణికంఠ కాలనీ వరంగల్ జిల్లా ఎనుమాములలో హాజరైన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నరసింహారావు రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నారపు నాగేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాపోగు వీరభద్రం జిల్లా అధ్యక్షులు మర్రి నరేష్ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యుడు కాకటి కరుణాకర్ జిల్లా గౌరవ అధ్యక్షులు శీల బాలకృష్ణారెడ్డి కొణిజర్ల మండలం కార్యవర్గ సభ్యులు ధర్నాల లోకేష్ సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జిల్లాలో పైప్ లైన్ గ్యాస్ వ్యవస్థ వేగవంతానికి చర్యలు

- నిర్మాణంలో అడ్డంకులు లేకుండా చర్యలు
- రోడ్లు, జాతీయ రహదారుల వద్ద పనులకు ప్రత్యేక ప్రణాళిక
- ప్రజల్లో అవగాహన పెంపు
- ప్రజల సౌలభ్యం దృష్ట్యా గ్యాస్ వ్యవస్థ విస్తరణ



**ప్రభాత సూర్య, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సూచించారు. గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పైప్ లైన్ గ్యాస్ అమలు పనులు సాఫీగా జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రహదారులు, జాతీయ రహదారులు మరియు ఇతర ప్రదేశాల్లో పైప్ లైన్ నిర్మాణ సమయంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల్లో పైప్ లైన్ గ్యాస్ వినియోగంపై అవగాహన పెంపొందించడం ద్వారా ఎల్పీజీపై ఆధారాన్ని తగ్గించవచ్చని తెలిపారు. నిర్మాణ సమయంలో ఎదురయ్యే సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలను శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో త్వరితగతిన పైప్ లైన్ నేచురల్ గ్యాస్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రతి శాఖ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ, సివిల్ సప్లయ్స్, ఇంజనీరింగ్ మరియు మిషన్ భగీరథ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ యూపీహెచ్‌సీగా అవార్డ్ అందుకున్న డాక్టర్లను సన్మానించిన -మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్

**మర్రిగూడ ఏప్రిల్ 9 ప్రభాత సూర్య:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ యూపీహెచ్‌సీగా సేవలందించి రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రివర్యుల చేతుల మీదగా అవార్డు అందుకున్న డాక్టర్ శాలిని , డాక్టర్ దీపక్ గారిని శాలువతో సన్మానించిన మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ . ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ యూపీహెచ్‌సీగా మర్రిగూడ అవార్డ్ అందుకోవడం డాక్టర్లు మరియు సిబ్బంది కృషితో సాధ్యమైందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్, వార్డ్ సభ్యులు యండి జమీర్,మహేశ్వరం యాదమ్మ రమేష్,నల్ల చంద్రశేఖర్ గౌడ్,కొండాపురం నరేష్ పాల్గొనటం జరిగింది.



## వనజీవి రామయ్య చిత్రానికి గద్దర్ అవార్డు రావడం పట్ల కుమ్మరి శాలివాహన సంఘం హర్షం వ్యక్తం

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా వాసి పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపల్లి రామయ్య జీవిత చరిత్ర మీద సినిమా ద్వారా బెస్ట్ షార్ట్ ఫిలిం గద్దర్ అవార్డు రావటం పట్ల కుమ్మరి శాలివాహన ఖమ్మం జిల్లా కమిటీ కుమార్ శాలివాహన బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వనజీవి రామయ్య సినిమా తీసిన టీం కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి కిరణ్ కానుగుల రాధాకృష్ణ కుదురుపాక నరసయ్య గుమ్మడిదల వెంకటనారాయణ కొలిచలం గీత శనగారపు సత్యనారాయణ గుమ్మడిదల సుబ్బారావు కొల్లూరీ పరశురాములు వన్నాపురం హరినాథ్ బాబు కుడారి సూరిబాబు మల్లెల లక్ష్మీపతి మొగిలిచర్ల వెంకటేష్ ఇలాసాగరపు ప్రసాద్ దరిపల్లి భాస్కర్ రాచర్ల రాజు శాతరాజుపల్లి చందు సోమనపల్లి వీరబాబు పొరల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టును గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

## పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష



రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

**ట్రంప్, నెతన్యాహులు కలిసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు.**

యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహ్రైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి.

జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను

# ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు !



ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷– నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ

అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మూజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు

ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.


# పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

వాషింగ్టన్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్–అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి. 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది.

# వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

## కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ

హైదరాబాద్: వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడవు పెంచాలని కోరారు. రబి 2024–25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025–26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒ.÷లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.






# వేసవిలో నవ్వుల వినోదం

## నీహారిక రాకాస చిత్రం

కమిటీ కుర్రోళ్లు'తో నిర్మాతగా తన అభిరుచిని చాటారు నిహారిక కొణిదెల. ఇప్పుడు సంగీత్ శోభన్ కథానాయకుడిగా బలమైన ప్రచారంతో 'రాకాస' సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. వీరబాబు అలియాస్ వీరు (సంగీత్ శోభన్) తాను ప్రేమించిన అమ్మాయి కోసం అమెరికా నుంచి ఎంతో హుషారుగా ఊరికి తిరిగొస్తాడు. అయితే అప్పటివరకూ తనని ఫోన్ కాల్స్‌లో కవ్విస్తూ, ముద్దు ముద్దుగా మాట్లాడిన ఆ అమ్మాయి మరొకరితో పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమైందని తెలుసుకుంటాడు. ఎలాగైనా ఆ పెళ్లిని ఆపాలని తన స్నేహితుడు బాలు (గెటప్ శ్రీను)తో కలిసి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. అందులో భాగంగా తనతోపాటు చిన్నప్పుడు కలిసి చదువుకున్న సుబ్బలక్ష్మి (నయన్ సారిక)నీ కలుస్తారు. చివరికి వీరు, సుబ్బలక్ష్మి మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఊరి సమీపంలోని రాక్షస కోట నరబలి కోరడం అక్కడ ఆనవాయితీ. మూడు సంకేతాల తర్వాత ఊరంతా కలిసి ఒకరి పేరుని ఖరారు చేస్తుంటారు. ఆ వ్యక్తిని కోటలోకి పంపుతారు. అలా చేస్తేనే ఊరికి మంచి జరుగుతుందని, లేదంటే బ్రహ్మ రాక్షసుడి కారణంగా ఊరంతా నాశనమవుతుందనేది స్థానికుల నమ్మకం. అయితే ఊహించని రీతిలో వీరు కోటలోకి వెళ్లాల్సి వస్తుంది. మరి కోటలోకి వెళ్లిన వీరు తిరిగొచ్చాడా? అతన్ని కాపాడేందుకు సుబ్బలక్ష్మి, బాలు ఏం చేశారు? ఇంతకీ ఆ కోటలో ఉన్న రాక్షసుడి చరిత్ర ఏమిటనే విషయాల్ని తెరపై ప్రదర్శించారు. ఒక కోట...అందులో భీకరమైన బ్రహ్మ రాక్షసి అనగానే ఎవరికైనా హారర్ నేపథ్యమే గుర్తొస్తుంది. ప్రచార చిత్రాలు కూడా అదే అభిప్రాయాన్నే కలిగిస్తాయి. కానీ, ఈ సినిమా భయపెట్టడం కంటే కూడా, ఫాంటసీ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ కథలో లీనం చేయడంపైనే ఎక్కువగా దృష్టి పెట్టింది. హారర్ కామెడీతో కాకుండా, ఓ ఫాంటసీ కామెడీ కథగా దీనిని తీర్చిదిద్దారు. థియేట్రికల్ అనుభూతిని పంచేలా సాగే కోట నేపథ్యంలోని సన్నివేశాలు, ద్వితీయార్థంలో కామెడీ సినిమాకి బలం. చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో చెప్పినట్టుగా సన్నివేశాలన్నీ చందమామ కథలా చిన్నారులకు నచ్చేలా ఉంటాయి. ఊరి కథ, మూడు హెచ్చరికలు అంటూ సినిమా ఆసక్తికరంగానే మొదలవుతుంది. ద్వితీయార్థంలో హీరో కోటలోకి వెళ్లినప్పట్నుంచే సినిమా అసలు సిసలు ఆసక్తిని రేకెత్తిస్తుంది. కోటని చూపించిన విధానం, తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తిని రేకెత్తించిన తీరు, రాక్షసుడి చరిత్ర, ప్రధాన పాత్రలు భయపడుతూనే నవ్వించడం సినిమాకి కలిసొచ్చింది. ప్రేక్షకుల ఊహలకు అందని విధంగా పతాక సన్నివేశాలు మలిచారు. కొన్ని మలుపులు మెప్పిస్తాయి. ద్వితీయార్థం స్థాయిలో ప్రథమార్థం కూడా ప్రభావం చూపించి ఉంటే ఈ సినిమా ఫలితం వేరుగా ఉండేది. మొత్తంగా అక్కడక్కడా నవ్విస్తూ, భయపెడుతూ, సెలవుల్లో పిల్లలు ఆస్వాదించేందుకు తగ్గ సరికొత్త కాల్పనిక ప్రపంచాన్ని ఆవిష్కరించిన చిత్రమిది. వీరు పాత్రలో సంతోష్ శోభన్ ఒదిగిపోయాడు. గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, నయన్ సారికతో కలిసి ఆయన చేసిన అల్లరి అక్కడక్కడా నవ్వించింది. కామెడీలో బలం లేకపోయినా సరే, తన నటనతో ఆ సన్నివేశాలపై ప్రభావం చూపించే ప్రయత్నం చేశారు. వెన్నెల కిశోర్ పాత్ర పరిచయం తర్వాత సినిమాలో కామెడీ మోతాదు పెరిగింది. బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి పాత్రలు సినిమాలో ప్రధానంగా కనిపిస్తాయి. ఆశిష్ విద్యార్థి, రోహన్ రాయ్ తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు.



# పాకెట్ నవల్ మూవీతో ఎంతో నేర్చుకున్నా

## నటి మాళవికా మోహనన్

ఒంటరితనం వల్ల తాను ఎంతో బాధ పడ్డానని నటి మాళవిక మోహనన్ తెలిపారు. సోషల్‌మీడియా వేదికగా మార్చి నెల అనుభవాలను అభిమానులతో పంచుకున్న ఆమె ఈమేరకు పోస్ట్ పెట్టారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో 'పాకెట్ నవల్' కోసం వర్క్ చేయడం. అత్యుత్తమ దర్శకుల్లో ఆయన ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన మూవీ మేకింగ్ స్టైల్‌ను గమనించడం.. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలుచుకోవడం.. కెరీర్‌పరంగా అదొక అద్భుతమైన సృజనాత్మక అనుభవం. షూటింగ్‌లో భాగంగా నెలలో చాలా రోజులు చెన్నైలోనే గడిపా. వర్క్ మంచిగానే ఉన్నప్పటికీ ఇంటికి అంతకాలం దూరంగా ఉండటం ఊహించిన దానికంటే ఎక్కువగా కుంగదీసింది. రోజంతా కష్టపడి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఒక్కదాన్నే ఉన్నాననే ఫీలింగ్ అంత సులభంగా తీసుకోలేకపోయా. నా కుటుంబసభ్యులు నన్ను చూడటానికి చెన్నై వచ్చినప్పుడు నాకెంతో ఉపశమనంగా అనిపించింది. చెన్నై, మహాబలిపురంలోని దేవాలయాలను సందర్శించా. ఇష్టమైన భోజనం చేశా. హాయిగా సమయాన్ని ఆస్వాదించా. కొన్ని రోజుల క్రితమే ముంబయికి తిరిగివచ్చా. ఇంటికి దూరంగా ఉన్నాననే భావన నుంచి బయటకు వచ్చేందుకు సాయంత్రం వేళల్లో పడవ ప్రయాణానికి వెళ్లేదానిని అని మాళవిక రాసుకొచ్చారు.



# ఆది కొత్త సినిమా సైరాబాను

## క్లాప్ కొట్టిన నటుడు కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సరికొత్త లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. అన్ని హద్దులను చెరిపేసే ఒక అందమైన ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రానికి 'సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముహూర్తపు సన్నివేశానికి యంగ్ హీరో కిరణ్ అబ్బవరం క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు రామ్ అబ్బరాజు మరియు సీనియర్ నటుడు సాయికుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ రచయిత కోన వెంకట్ మరియు జైన్స్ నాని చిత్ర స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఇక ఈ మొదటి షాట్‌కు దర్శకుడు యోగి దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కృష్ణకాంత్ పరుచూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫణి క్రిష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తోంది. శేఖర్ చంద్ర సంగీతాన్ని అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా మరియు ఛోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.


# ఒత్తిడిని తట్టుకునే చిట్కాలతో ముందుకు సాగుతా: శ్రీలీల

పాత్రలో లీనమవడం ఎంత ముఖ్యమో, దానినుంచి బయటకు రావడం కూడా అంతే ముఖ్యం. షూటింగ్ ఒత్తిడి నుంచి బయటపడటానికి నేను కొన్ని చిన్నచిన్న అలవాట్లను చేసుకున్నాను. సంగీతం వినడం, కాసేపు ఒంటరిగా గడపడం, కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడటం వంటివి నాకు ఉపశమనాన్ని ఇస్తాయని నటి శ్రీలీల తన అనుభవాలను పంచుకున్నారు. ఫ్రెండ్స్‌తో చిట్‌చాట్ చేయడం నాకు రిలీఫ్‌గా ఉంటుంది. నేను పని ఒత్తిడిని ఇంటికి తీసుకెళ్లకూడదని ప్రయత్నిస్తాను. ఒకవేళ పొరపాటున అలా జరిగినా, పైన చెప్పిన చిన్న చిన్న పద్ధతులు నన్ను మళ్లీ మామూలు స్థితికి తీసుకువస్తాయి. కొన్నిసార్లు పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం సర్దుబాటు చేసుకుంటూ ముందుకుసాగడమే ఏకైక మార్గం అని శ్రీలీల తెలిపారు. ప్రస్తుతం శ్రీలీల కోలీవుడ్‌లో బిజీగా మారింది. 'పరాశక్తి'తో తమిళనాట అడుగుపెట్టిన ఆమె ధనుష్‌తో కలిసి 'డీ55' (వర్కింగ్ టైటిల్)లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఇది రానుంది. దీనితో పాటు అనురాగ్ బసు దర్శకత్వంలో బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల సిద్ధమవుతున్నారు.



# కొత్త మూవీని ప్రకటించిన సాయిదుర్గా తేజ్

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు సాయి దుర్గా తేజ్. తాజాగా ఆయన ఒక కొత్త మూవీని ప్రకటించారు. 'క' సినిమాతో విజయాన్ని అందుకున్న సుజీత్, సందీప్ ల దర్శకత్వంలో సాయిదుర్గా తేజ్ హీరోగా ఈ చిత్రం రానుంది. 'ఎస్‌డీటీ 19' వర్కింగ్ టైటిల్‌తో దీన్ని అధికారికంగా ప్రకటించారు. 'యుగాలుగా బయటకు రాని రహస్యాలు, ఊహకు అందని శక్తులు.. అత్యంత శక్తిమంత ప్రయాణమిది' అని క్యాప్షన్‌తో దీనిపై పోస్ట్ పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ప్రస్తుతం సాయిదుర్గా తేజ్ 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు)తో బిజీగా ఉన్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి. దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. దీనిపై ఇటీవల ఈ హీరో మాట్లాడుతూ.. బ్రో' తర్వాత ఖరారైన నా రెండు సినిమాలు ఆగిపోయాయి. ఆ తర్వాత ఇందులో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా కోసం నా సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా కష్టపడుతున్నా. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా నా కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని అన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.